RNI No: APTEL /25/A2860

సీమ వార్త సాయంకాలం

అనంతపురం | సంపుటి : 1 | సంచిక : 93 | పేజీలు : 4 | సోమవారం 5 అక్టోబర్ 2026 | ఎడిటర్ : బీరే ఈశ్వరయ్య | వెల : 2/-



రాయలసీమ పౌరుషమంటే గొడ్డలి పోట్లు కాదు.. అభివృద్ధి: పవన్ కల్యాణ్

వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో
‘స్థితప్రజ్ఞుడు’ పుస్తకావిష్కరణ



తాడేపల్లి

వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో ‘స్థితప్రజ్ఞుడు’ పుస్తకావిష్కరణ వేడుక ఘనంగా జరిగింది. పార్టీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి రాజకీయ ప్రయాణం, ఆయన ఎదుర్కొన్న సవాళ్లను ఆధారంగా చేసుకుని సీనియర్ రచయిత కొత్తపల్లి శ్రీనివాస వర్మ ఈ పుస్తకాన్ని రూపొందించారు. ఈ పుస్తకాన్ని వైఎస్సార్‌సీపీ స్టేట్ కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సజ్జల రామకృష్ణారెడ్డి మాట్లాడారు. ‘స్థితప్రజ్ఞుడు’ పేరుతో వైఎస్ జగన్ రాజకీయ ప్రయాణాన్ని పుస్తక రూపంలో తీసుకురావడం ఎంతో అభినందనీయం. రాజకీయ నాయకుడిగా ఆయన ఎదుర్కొన్న క్లిష్ట పరిస్థితులు, తీసుకున్న సాహసోపేత నిర్ణయాలు, ప్రజలతో ఏర్పరచుకున్న విడదీయరాని అనుబంధాన్ని భావితరాలకు అందించేందుకు ఈ పుస్తకం దోహదపడుతుంది. రాజకీయ జీవితంలో ఎన్నో ఒడిదుడుకులు, సవాళ్లు ఎదురైనప్పటికీ, వాటన్నింటిని ఎదుర్కొంటూ వైఎస్ జగన్ స్థిర చిత్తంతో ముందుకు సాగిన తీరు అద్భుతం. ఆయన రాజకీయ ప్రస్థానంలోని ముఖ్య ఘట్టాలను ఒకేచోట చేర్చి పాఠకులకు అందించిన రచయిత ప్రయత్నం ప్రశంసనీయమని సజ్జల కొనియాడారు.



2028 ఒలింపిక్స్‌లో పతకమే లక్ష్యంగా ముందుకు సాగాలి

- మంత్రి లోకేశ్‌ను కలిసిన ఆసియా క్రీడల స్వర్ణ విజేత ఆర్చర్ జ్యోతి సురేఖ
- ఏషియన్ గేమ్స్-2026లో స్వర్ణం సాధించిన సురేఖను అభినందించిన లోకేశ్
- ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని హామీ
- ఏషియన్ గేమ్స్‌లో ఇప్పటివరకు 6 పతకాలు సాధించిన సురేఖ

ఇంటింటికీ జలధార



- రూ.30,156 కోట్లతో బృహత్ పథకం ప్రారంభించిన చంద్రబాబు, పవన్
- ప్రొద్దుటూరులో ‘అమరజీవి జలధార’ పనులకు శ్రీకారం
- రూ.30,156 కోట్లతో 27 లక్షల కుటుంబాలకు సురక్షిత తాగునీరు
- రాయలసీమ రైజింగ్‌ను ఎవరూ అడ్డుకోలేరన్న చంద్రబాబు
- గోదావరి పుష్కరాల లోపు పోలవరం పూర్తి చేస్తామని హామీ
- గత ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు
- గొడ్డలి పార్టీకి ప్రజలు బుద్ధి చెప్పారన్న సీఎం

అమరావతి

గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతి ఇంటికీ సురక్షితమైన తాగునీటిని అందించే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మక కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. జల్ జీవన్ మిషన్ 2.0లో భాగంగా రూ.30,156 కోట్ల భారీ వ్యయంతో చేపట్టిన ‘అమరజీవి జలధార’ పనులను ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సోమవారం ప్రారంభించారు. కడప జిల్లా ప్రొద్దుటూరు నియోజకవర్గంలోని కొత్తపల్లిలో వారు పైలాన్‌ను ఆవిష్కరించి ఈ బృహత్ పథకానికి అంకురార్పణ చేశారు. ఈ పథకం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా మరో 27 లక్షల గ్రామీణ కుటుంబాలకు కొత్తగా కుళాయి కనెక్షన్లు అందించనున్నారు. ఇందుకోసం 13,075 ఓవర్ హెడ్ ట్యాంకుల నిర్మాణం, 77,243 కిలోమీటర్ల పైపులైన్ల విస్తరణ పనులు చేపట్టనున్నారు. ఈ పనులు పూర్తయితే రాష్ట్రంలో మొత్తం 3.3 కోట్ల మందికి సురక్షిత తాగునీరు అందుబాటులోకి వస్తుందని ప్రభుత్వం అంచనా వేస్తోంది. ఇప్పటికే 62 లక్షల కుటుంబాలకు కుళాయి కనెక్షన్లు ఉండగా, ఈ కొత్త పథకంతో గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభించనుంది. ఈ సందర్భంగా ప్రొద్దుటూరులో నిర్వహించిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రసంగించారు. రాయలసీమకు ‘రప్పారప్పా’ రాజకీయం కాదని, అభివృద్ధి, సంక్షేమం కావాలని స్పష్టం చేశారు. రాయలసీమ అభివృద్ధి బుల్లెట్‌లా దూసుకెళ్తుందని, దానిని ఎవరూ ఆపలేరని అన్నారు. రూ.1 లక్ష కోట్లతో గ్లోబల్ హార్టికల్చర్ హబ్ ఏర్పాటు చేసి సీమ దశ, దిశ మారుస్తామని ప్రకటించారు. భవిష్యత్తులో శత్రు దేశాలను చీల్చిచెండాడే ఫైటర్ జెట్లు ‘మేడ్ ఇన్ రాయలసీమ’ - మిగతా3లో



‘మా అనుమతి లేదు’..

ఫారమ్-6పై సుప్రీంకోర్టు షాకింగ్ కామెంట్స్

ఫారమ్-6 మార్పులకు అనుమతి ఇవ్వలేదని సుప్రీంకోర్టు స్పష్టీకరణ

మార్పు ఎవరు చేశారో తెలుసుకుంటామన్న సీజేఐ

రికార్డులు చూశాకే పూర్తిస్థాయి విచారణ ఉంటుందని వెల్లడి

ఫారమ్-6ను సవరించలేదని ఈసీ స్పష్టీకరణ

‘సర్’ కోసం అదనపు డిక్లరేషన్ మాత్రమే చేర్చామని వెల్లడి

తప్పుడు సమాచారం ఇచ్చిన వారిపై
కఠిన చర్యలు

- ఎస్ఐఆర్‌పై సీఈవో కీలక ఆదేశాలు
- చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్(సీఈవో) సుదర్శన్ రెడ్డి హెచ్చరికలు
- ఫారం-6, 6ఏ, 7, 8లో తప్పుడు ప్రకటనలు చేస్తే చర్యలు
- తప్పుడు ప్రకటనలపై ఆర్‌పి యాక్ట్, 1950లోని సెక్షన్ 31 ప్రకారం చర్యలు తీసుకుంటాం
- జీహెచ్ఎంసీ కమిషనర్, హైదరాబాద్ డీఈఓతో పాటు అన్ని జిల్లాల కలెక్టర్లు, డీఈఓలకు ఆదేశాలు
- ప్రధానంగా ఫారం-7లో బల్క్ దరఖాస్తుల అంశానికి సంబంధింది ఎన్నికల కమిషన్ దృష్టి




ఫారం-6, 6ఊ, 7, 8లో తప్పుడు ప్రకటనలు చేస్తే చర్యలు

హైదరాబాద్

తెలంగాణ రాష్ట్రంలో ఎస్ఐఆర్(ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ) అంశానికి సంబంధించి చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్(సీఈవో) సుదర్శన్ రెడ్డి హెచ్చరికలు జారీ చేశారు. ఫారం-6, 6ఊ, 7, 8లో తప్పుడు ప్రకటనలు చేస్తే చర్యలు తప్పవంటూ హెచ్చరించారు. ప్రధానంగా ఫారం-7లో బల్క్ దరఖాస్తుల అంశానికి సంబంధింది ఎన్నికల కమిషన్ దృష్టి పెట్టినట్లు ఆయన పేర్కొన్నారు. - మిగతా3లో

ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు
భారీ అలర్ట్..

- ఈ నెల 9 వరకే డెడ్ లైన్.. ఇది మర్చిపోతే ఇల్లు రద్దు..!
- హైదరాబాద్‌లో నిర్మించనున్న ఇందిరమ్మ ఇళ్ల టవర్స్‌కు సంబంధించి ప్రభుత్వం అలర్ట్ జారీ
- ఇల్లు మంజూరైన వారికి పేమెంట్ చేసేందుకు అక్టోబర్ 9 వరకు సమయం
- ఆలోపు చెల్లించకపోతే ఇళ్లను రద్దు చేసే అవకాశముంది



ఓటుకు నోటు కేసులో
కీలక మలుపు..

- సుప్రీంకోర్టులో స్టీఫెన్‌సన్ ఇంప్లీడ్ పిటిషన్
- ఓటుకు నోటు కేసులో సుప్రీంకోర్టును ఆశ్రయించిన మాజీ ఎమ్మెల్యే స్టీఫెన్‌సన్
- ఈ కేసులో తనను ఇంప్లీడ్ చేయాలని పిటిషన్ దాఖలు
- బాధితుడిగా తన వాదనలు వినాలని కోర్టుకు విజ్ఞప్తి
- కేసును కొట్టివేయాలన్న రేవంత్ రెడ్డి పిటిషన్‌పై విచారణ వేళ ఈ పరిణామం
- పిటిషన్‌ను పరిగణనలోకి తీసుకున్న సుప్రీం, విచారణ వాయిదా



కాంగ్రెస్ గెలిస్తే ఈవీఎంలు మంచివి.. ఓడిపోతే కాదా?

భాజపా రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు

కేంద్ర మంత్రులకు
బీజేపీ షాక్..
అందరూ కొత్తవారే!



- యూపీ రాజ్యసభ ఎన్నికలకు 8 మంది అభ్యర్థులను ప్రకటించిన బీజేపీ
- కేంద్ర మంత్రులు హర్దీప్ పురి, బీఎల్ వర్మలకు దక్కని అవకాశం
- పదవీకాలం ముగిసిన ఏ ఒక్క ఎంపీకి మళ్లీ టికెట్ ఇవ్వని అధిష్ఠానం
- 2027 ఎన్నికల లక్ష్యంగా సామాజిక సమీకరణాలకు ప్రాధాన్యత
- జాబితాలో ఇద్దరు మహిళలు, ముగ్గురు ఓబీసీ, ఇద్దరు ఎస్సీ అభ్యర్థులు

సోమవారం 5 అక్టోబర్ 2026

సీమ వార్త సాయంకాలం

అనంతపురం జిల్లా/ సత్యసాయి (పుట్టపర్తి) జిల్లా

సహాయానికి... సరైనోడు "చౌదరి".

.....వానవోలు నరసింహప్పకు.. కన్వీనర్ అపన్న హస్తం.

ఆర్థిక సాయం అందజేసిన... బాలకృష్ణ చౌదరి.



గోరంట్ల అక్టోబర్ 05 సీమ వార్త సాయంత్రం. అనారోగ్యంతో బాధపడుతున్న టిడిపి కార్యకర్తకు అండగా నిలుస్తూ ఆర్థిక సాయం అందజేశారు టిడిపి మండల కమిషనర్ బాలకృష్ణ చౌదరి. మంత్రి సవితమ్మ ఆదేశాల తో వానవోలు గ్రామానికి చెందిన బూదిలివాండ్లపల్లి నరసింహప్ప అనారోగ్యంతో భాద పడుతుండగా వైద్య ఖర్చుల నిమిత్తం 5000/- రూపాయలు ఆర్థిక సహాయం అందచేసిన గోరంట్ల మండల టీడీపీ కన్వీనర్ గుత్తా బాలక్రిష్ణ చౌదరి..ఈ కార్యక్రమంలో వానవోలు సింగల్ విండో అధ్యక్షులు పాయల రమణ, రంగనాథం, రవినాయక్,ఈశ్వరయ్య,శ్రీనివాసులు,తదితరులు పాల్గొన్నారు

రైతు కన్నీటి చుక్క నేలపై రాలనివ్వం..!!



రొద్దం అక్టోబర్ 5 సీమ వార్త సాయంత్రం.

శ్రీ సత్యసాయి జిల్లాలోని అన్ని మండలాలను కరువు మండలాలుగా ప్రకటించాలని కోరుతూ పెనుకొండ నియోజకవర్గం రొద్దం మండలంలో తహసీల్దార్ గారి కార్యాలయం ఎదుట రైతులు, వైయస్ఆర్ సీపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఉషశ్రీ చరణ్ నిరసన చేపట్టి, తహసీల్దార్ కి వినతిపత్రం అందజేశారు. శ్రీ సత్యసాయి జిల్లా తీవ్ర కరువు పరిస్థితులతో అల్లాడుతున్నా కూటమి ప్రభుత్వం కనీసం పట్టించుకోవడం లేదని మాజీ మంత్రి, వైయస్ఆర్ సీపీ జిల్లా అధ్యక్షురాలు ఉషశ్రీ చరణ్ ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఉషశ్రీ చరణ్ మాట్లాడుతూ రొద్దం మండలంలో వర్షపాతం అత్యల్పంగా ఉండటంతో బోర్లు ఎండిపోయి, పెన్నా నదిలో నీరు లేక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఇలాంటి పరిస్థితుల్లో రొద్దం మండలాన్ని కేవలం మధ్యస్థ కరువు మండలంగా కాకుండా తీవ్ర కరువు మండలంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. క్షేత్రస్థాయిలో పంట నష్టం, వర్షపాతం, భూగర్భ జలాల పరిస్థితిని పరిశీలించేందుకు కేంద్ర ప్రభుత్వ బృందాన్ని రప్పించాలని కోరారు. అక్టోబర్‌లో జరిగే తదుపరి మూల్యాంకనంలో రొద్దం మండలాన్ని తప్పనిసరిగా పరిగణనలోకి తీసుకుని రైతుల వాస్తవ పరిస్థితులను పరిశీలించాలని వైయస్ఆర్ సీపీ తరఫున డిమాండ్ చేశారు. రైతులకు ఇచ్చిన హామీల్లోనే ఇంకా భారీగా బకాయిలు ఉన్నాయని, పంటలు దెబ్బతిన్న - మిగతా3లో

కూటమి ప్రభుత్వం రైతుల గోడు పట్టించుకోరా..?

జిల్లాలోని అన్ని మండలాలు తీవ్ర కరువు మండలంగా ప్రకటించాలి -- ఉషశ్రీ చరణ్ డిమాండ్

రైతు కన్నీటి చుక్క నేలపై పడనివ్వం.. అన్నదాతలకు అండగా ఉషశ్రీ చరణ్ పోరాటం..!!

రుద్దం తాసిల్దార్ కార్యాలయం ముందు ఉషశ్రీ చరణ్ ధర్నా.







నడవలేం అనగానే... చక్రాల బండి ఇచ్చేశాడు..!!

గ్రీవెన్స్ లో...ఉదారత చాటుకున్న జిల్లా జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్.

వినతి వచ్చిన వెంటనే స్పందించి....వీల్ చైర్లు మంజూరు చేసిన జాయింట్ కలెక్టర్

నలుగురు దివ్యాంగులకు స్వయంగా సహాయ ఉపకరణాలు అందజేత





కరువుతో అల్లాడుతున్న రైతన్నలు..!!

అనంత కలెక్టరేట్ లో రైతుల ఆందోళన

రెండు మండలాలను కరువు జాబితాలో చేర్చాలని డిమాండ్.

పెదవడుగూరు, పెద్దపప్పూరు మండలాల రైతులు ఆందోళన.



ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలి.

..... జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం.మౌర్య భరద్వాజ్

....అందిన ప్రతి అర్జీని సకాలంలో పరిష్కరించాలి

...'ప్రజా సమస్యల పరిష్కార వేదిక'లో 357 అర్జీలు స్వీకరణ.



అనంతపురం/తాడిపత్రి , అక్టోబర్ 05 సాయంకాలం (సీమ వార్త):

అనంతపురం జిల్లాలో వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో పెద్దవడుగూరు మండలాన్ని, పెద్దపప్పూరు మండలాన్ని కరువు మండలాలుగా ప్రకటించాలని కోరుతూ సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో కూటమి నాయకులు, కార్యకర్తలు, రైతులు జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ, ఈ ఖరీఫ్ సీజన్ లో వర్షాలు సకాలంలో కురవకపోవడం వల్ల రెండు మండలాల్లో వేరుశనగ, కంది, జొన్న తదితర పంటలు పూర్తిగా ఎండిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. లక్షల రూపాయలు అప్పులు చేసి పెట్టుబడి పెట్టిన రైతులు ఇప్పుడు పంట చేతికి రాక తీవ్రంగా నష్టపోతున్నారని, పశుగ్రాసం, తాగునీటి కొరత కూడా ఏర్పడిందని తెలిపారు. ప్రభుత్వం వెంటనే స్పందించి వ్యవసాయ, రెవెన్యూ అధికారులతో - మిగతా3లో

సీమ వార్త సాయంకాలం

సోమవారం 5
అక్టోబర్ 2026

ఆరోగ్యకరమైన.... సమాజానికి పునాది పౌష్టికాహారమే.

.....నారసింపల్లిలో ఘనంగా అంగన్వాడి ఉత్సవం -- పోషకాహారంపై అవగాహన.

సూపర్వైజర్ నాగరాణి ఆధ్వర్యంలో కార్యక్రమాలు.





గోరంట్ల అక్టోబర్ 5 సీమ వార్త సాయంత్రం. మండలంలోని నారసింపల్లి గ్రామంలో ఐసీడీఎస్ సూపర్వైజర్ నాగరాణి ఆధ్వర్యంలో అంగన్వాడి ఉత్సవం మరియు పోషకాహార మాసోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు సూర్యనారాయణ రెడ్డి, సచివాలయం డిజిటల్ అసిస్టెంట్ విష్ణువర్ధన్, టీడీపీ నాయకులు శ్రీనివాసులు, ఆంజనేయులు, రమణ, చలపతి, శైలజమ్మ, గ్రామైక్య సంఘం లీడర్ రాజమ్మ తదితరులు హాజరయ్యారు. గ్రామ పెద్దలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఐసీడీఎస్ సూపర్వైజర్ నాగరాణి మాట్లాడుతూ "ఆరోగ్యకరమైన సమాజానికి పునాది పోషకాహారమే" అని పేర్కొన్నారు. చిన్నారుల ఎదుగుదలకు అవసరమైన పోషకాలు సమృద్ధిగా లభించే ఆహారాన్ని అందించాలని తల్లిదండ్రులకు సూచించారు. ఇంట్లో లభించే ఆకుకూరలు, పప్పుధాన్యాలు, చిరుధాన్యాలు, కూరగాయలు, పండ్లు, పాలు తదితర పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాలను పిల్లలకు అలవాటు చేయాలని వివరించారు.

అంగన్వాడి కేంద్రాలు చిన్నారుల ఆరోగ్యం, పోషణ, ప్రీ-స్కూల్ విద్య, శారీరక మరియు మానసిక అభివృద్ధికి ఎంతో కీలకమైనవని నాగరాణి తెలిపారు. ఐసీడీఎస్ ద్వారా గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు అందిస్తున్న వివిధ సేవలను గ్రామస్థులకు వివరించారు. పిల్లల ఎదుగుదలను క్రమం తప్పకుండా పర్యవేక్షించడం, పోషకాహార లోపాన్ని ప్రారంభ దశలోనే గుర్తించడం, ప్రీ-స్కూల్ కార్యకలాపాల ద్వారా పిల్లల్లో విద్యాభ్యాసానికి పునాది వేయడం వంటి అంశాలపై అవగాహన కల్పించారు.

"పిల్లలకు ఇచ్చే ప్రతి పోషకమైన ముద్ద వారి ఆరోగ్యకరమైన భవిష్యత్తుకు పెట్టుబడి" అని నాగరాణి పేర్కొంటూ, అంగన్వాడి కేంద్రాల సేవలను ప్రతి కుటుంబం సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

టీడీపీ నాయకులు, గ్రామ ప్రజలు అంగన్వాడి కార్యకర్తలు మంజుల, అరుణా దేవి, గంగ రత్న, రమణమ్మ, సహాయకురాలు అరుణ లను వారి సేవలను గుర్తించి ఘనంగా సత్కరించారు.

2028 ఒలింపిక్స్‌లో పతకమే లక్ష్యంగా ముందుకు సాగాలి

అంతర్జాతీయ వేదికలపై పతకాల పంట పండిస్తూ దేశానికి, రాష్ట్రానికి గర్వకారణంగా నిలుస్తున్న ప్రఖ్యాత ఆర్చర్ వెన్నం జ్యోతి సురేఖ సోమవారం రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్‌తో భేటీ అయింది. ఇటీవల జపాన్‌లో జరిగిన ఏషియన్ గేమ్స్-2026లో స్వర్ణ పతకం సాధించిన ఆమెను మంత్రి లోకేశ్ ఘనంగా అభినందించారు. భవిష్యత్ లక్ష్యాలను నిర్దేశిస్తూ, 2028 ఒలింపిక్స్‌లో పతకం సాధించడమే లక్ష్యంగా ముందుకు సాగాలని, ఇందుకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. సోమవారం ఉండవల్లిలోని మంత్రి నివాసంలో ఈ భేటీ జరిగింది. తన తండ్రి సురేంద్ర కుమార్‌తో కలిసి జ్యోతి సురేఖ, మంత్రి లోకేశ్‌ను మర్యాదపూర్వకంగా కలిసింది. ఈ సందర్భంగా, జపాన్‌లో జరిగిన ఏషియన్ గేమ్స్-2026 ఆర్చరీ కాంపౌండ్ మహిళల టీమ్ విభాగంలో స్వర్ణం గెలుచుకున్న జ్యోతి సురేఖను మంత్రి ప్రత్యేకంగా ప్రశంసించారు. అంతర్జాతీయ క్రీడా వేదికపై భారత మువ్వన్నెల పతాకాన్ని రెపరెపలాడించడం గర్వంగా ఉందని కొనియాడారు.

ఏషియన్ గేమ్స్ చరిత్రలో జ్యోతి సురేఖ ఇప్పటివరకు నాలుగు స్వర్ణ పతకాలతో సహా మొత్తం ఆరు పతకాలు సాధించి అరుదైన రికార్డు సృష్టించింది. ఆమె నిలకడైన ప్రతిభ, పట్టుదల యువ క్రీడాకారులకు స్ఫూర్తిదాయకమని లోకేశ్ అన్నారు. ఈ ప్రయాణంలో ప్రభుత్వం తరఫున అవసరమైన అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తామని ఆయన స్పష్టమైన హామీ ఇచ్చారు.

'మా అనుమతి లేదు'..

కొత్త ఓటరుగా నమోదు చేసుకునేందుకు ఉపయోగించే ఫారమ్-6లో చేసిన మార్పులపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. సవరించిన ఫారమ్-6కు తాము అనుమతి ఇవ్వలేదని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ స్పష్టం చేశారు. ఈ వ్యవహారాన్ని పూర్తిగా పరిశీలిస్తామని చెప్పారు.

ఫారమ్-6లో అసలు మార్పు జరిగిందా? జరిగితే ఎవరు చేశారు? అనే విషయాలను తేల్చాల్సి ఉందని కోర్టు తెలిపింది. దీనికి సంబంధించిన రికార్డులు తమ ముందుకు వచ్చిన తర్వాతే అంశాన్ని లోతుగా పరిశీలిస్తామని సీజేఐ చెప్పారు. "సవరించిన ఫారమ్-6ను మేం ఆమోదించలేదు. ఇది స్పష్టం" అని జస్టిస్ సూర్యకాంత్ పేర్కొన్నారు.

అయితే ఫారమ్-6ను సవరించలేదని ఎన్నికల సంఘం చెబుతోంది. ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ (సర్) కోసం కొత్త ఓటర్లకు అదనపు డిక్లరేషన్ మాత్రమే జత చేశామని వివరిస్తోంది. ఈ అదనపు ప్రకటనను జులైలో చేర్చారు. ఇందులో తల్లిదండ్రులు లేదా తాత, అమ్మమ్మల పాత ఓటరు జాబితా వివరాలను అనుసంధానించాల్సి ఉంటుంది.

ఫారమ్-6 రిజిస్ట్రేషన్ ఆఫ్ ఎలక్టర్స్ రూల్స్-1960లో భాగం. ఈ నిబంధనల్లో మార్పులు చేయాలంటే అధికారికంగా సవరణ చేయాల్సి ఉంటుంది. సెప్టెంబరు 29న తృణమూల్ కాంగ్రెస్ ఎంపీ సాకేత్ గోఖలే ఈ అంశాన్ని లేవనెత్తారు. ఫారమ్-6 మార్పులకు సంబంధించి ఎన్నికల సంఘం నుంచి ఎలాంటి ప్రతిపాదన తమ వద్ద లేదని న్యాయశాఖ ఆర్టీఐ సమాధానంలో చెప్పినట్లు ఆయన తెలిపారు.

ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ ఒంటరిగానే నిర్ణయాలు తీసుకున్నారా? అనే అంశంపైనా సుప్రీంకోర్టు విచారణ జరుపుతోంది. గత 10 నెలల్లో 'సర్'కు సంబంధించిన నిర్ణయాలపై ఎన్నికల కమిషనర్లు సుఖ్‌బీర్ సింగ్ సంధు, వివేక్ జోషి పలుమార్లు అభ్యంతరం వ్యక్తం చేసినట్లు ఇటీవల ఓ కథనం వెలువడిన విషయం తెలిసిందే.

ఇంటింటికీ జలధార..

-మొదటిపేజీ తరువాయి

అని చెప్పుకునే రోజులు వస్తాయని, ఇక్కడ పండే ఫలాలు 'రాయలసీమ బ్రాండ్'తో ప్రపంచ మార్కెట్లకు ఎగుమతి అవుతాయని ధీమా వ్యక్తం చేశారు. రానున్న గోదావరి పుష్కరాల లోపే పోలవరం ప్రాజెక్టును పూర్తి చేసి ప్రధాని మోదీ చేతుల మీదుగా జాతికి అంకితం చేస్తామని పునరుద్ఘాటించారు.

గొడ్డలి పార్టీపై తీవ్ర విమర్శలు

గత ప్రభుత్వంపై చంద్రబాబు తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. 2024 ఎన్నికల్లో ప్రజలు గొడ్డలి పార్టీకి గట్టిగా బుద్ధి చెప్పారని వ్యాఖ్యానించారు. వివేకా హత్య కేసు నుంచి మద్యం కుంభకోణం వరకు అన్ని వేళ్లూ ఆ పార్టీ అధినేత వైపే చూపిస్తున్నాయని ఆరోపించారు. కుట్రలు, ఫేక్ ప్రచారమే ఆ పార్టీ సిద్ధాంతమని, వారి డీఎన్ఏలోనే నేరాలు చేసి ఇతరులపై నెట్టేయడం ఉందని ఎద్దేవా చేశారు. అసెంబ్లీకి రాకుండా ప్రతిపక్ష హోదా కోరడం విడ్డూరంగా ఉందని విమర్శించారు. కేంద్రం, రాష్ట్రంతో పాటు స్థానిక సంస్థల్లోనూ కూటమి అధికారంలో ఉంటే 'ట్రిపుల్ ఇంజిన్ సర్కార్'తో అభివృద్ధి వేగవంతం అవుతుందని సీఎం చంద్రబాబు అన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మంత్రులు ఎస్.సవిత, పి.నారాయణ, బీసీ జనార్ధన్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్, పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

కేంద్ర మంత్రులకు బీజేపీ షాక్.. అందరూ కొత్తవారే!

ఉత్తరప్రదేశ్ రాజ్యసభ ఎన్నికల నేపథ్యంలో భారతీయ జనతా పార్టీ (బీజేపీ) అనూహ్య నిర్ణయం తీసుకుంది. పదవీకాలం ముగియనున్న ఇద్దరు కేంద్ర మంత్రులతో సహా ఏ ఒక్క సిట్టింగ్ ఎంపీకి తిరిగి అవకాశం కల్పించకుండా, ఎనిమిది మంది కొత్త ముఖాలను బరిలోకి దింపింది. ముఖ్యంగా కేంద్ర మంత్రులు హర్దీప్ సింగ్ పురి, బీఎల్ వర్మలను పక్కనపెట్టడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. ఉత్తరప్రదేశ్ నుంచి ఖాళీ అవుతున్న 10 రాజ్యసభ స్థానాలకు అక్టోబర్ 16న పోలింగ్ జరగనుంది. అసెంబ్లీలోని బలాబలాల ప్రకారం బీజేపీ ఎనిమిది, సమాజ్‌వాదీ పార్టీ రెండు స్థానాలను గెలుచుకునే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో

గణేష నిమజ్జన సందర్భంగా లడ్డువేలం 50 వేలకు పలికిన భక్తుడు



మడకశిర అక్టోబర్ 5 సీమ వార్త సాయంత్రం. మండల పరిధిలోని జక్కేపల్లి గ్రామంలో నిర్వహించిన వినాయక చవితి సందర్భంగా గణేశ నిమజ్జనాన్ని పురస్కరించుకొని లడ్డుని రూ55 వేల రూపాయలకు దక్కించుకోవడం జరిగింది. జక్కేపల్లి గ్రామానికి చెందిన మాలే గౌడ్ అలియాస్ దేవి గౌడ్ లడ్డూను 55 వేల రూపాయలకు దక్కించుకోవడం జరిగింది అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంత పెద్ద మొత్తంలో దక్కించుకున్న ఈరమాలయ గౌడ కు గ్రామస్తులు అభినందనలు తెలిపారు.

కాంట్రాక్టు ఉద్యోగుల సమస్యలపై కలెక్టర్ కు ఫిర్యాదు.

జేఏసీ చైర్మన్ నాగరాజు ఆధ్వర్యంలో వినతి.


గోరంట్ల అక్టోబర్ 05 సీమ వార్త సాయంత్రం. రెగ్యులరైజేషన్ సాధన కోసం ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా పోరాడాల్సిన సమయం వచ్చిందని జే ఏ సి చైర్మన్ నాగరాజు అన్నారు.హక్కుల సాధన కోసం శ్రీ సత్య సాయి జిల్లా కలెక్టర్ కి శాంతియుతంగా వినతిపత్రం అందజేసి శ్రీ సత్య సాయి జిల్లా పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు,సామాజిక ఆరోగ్య కేంద్రాలు,ఏరియా ఆసుపత్రులు,జిల్లా ఆసుపత్రి హిందూపూర్.?వీటిలో పనిచేస్తున్న ఉద్యోగులందరూ బాధ్యతగా కదిలి వచ్చారు సమస్యలపై శాంతియుత మార్గంలో, ఐక్యతతో శ్రీ సత్య సాయి జిల్లా కలెక్టర్ కి కాంట్రాక్టు ఉద్యోగు ల బాధను వివరించారు. అనంతరం డిమాండ్ తో కూడిన వినతిపత్రం జేసీ (డి ప్యూటీ) కలెక్టర్ కి అందజేశారు. ఈ కార్యక్రమం లో జేఏసీ చైర్మన్ ఎ. =. నాగరాజు నరేంద్ర జోతి లింగా విశాల తులసి రూమేష అమర్ రాము కుసుమ కవిత అరుణ కుమారి సుమీరా రహంతుళ్ళ పాలొగొన్నారు

రైతు కన్నీటి చుక్క నేలపై రాలనివ్వం..!!

-మొదటిపేజీ తరువాయి

రైతులకు ఎకరానికి రూ.25 వేలు, పంటలు వేయలేని రైతులకు రూ.15 వేలు చొప్పున పరిహారం ఇవ్వాలని వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఇప్పటికే డిమాండ్ చేసిన విషయాన్ని ఉషశ్రీ చరణ్ గుర్తుచేశారు. గత ప్రభుత్వంలో రైతుల పంటల బీమా ప్రీమియాన్ని ప్రభుత్వమే చెల్లించిందని, నేడు రైతులపై అదనపు భారాలు మోపుతున్నారని విమర్శించారు. రైతులు కరువుతో అల్లాడుతుంటే స్థానిక ప్రజాప్రతినిధులు ఏం చేస్తున్నారని ప్రశ్నించిన ఉషశ్రీ చరణ్ ప్రజల ఓట్లతో పదవులు పొందిన మంత్రి సవిత, ఎంపీ పార్థసారథి ఇప్పుడు రైతుల పక్షాన నిలబడి తమ బాధ్యతను నిర్వర్తించాలని డిమాండ్ చేశారు. రొద్దం రైతుల సమస్యను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం ఒత్తిడి తీసుకురావాల్సిన బాధ్యత మంత్రి, ఎంపీపై ఉందని స్పష్టం చేశారు. రైతులు కన్నీరు పెడుతుంటే వారి తరపున మాట్లాడాల్సిన సమయంలో మౌనం ఎందుకు..? రైతుల సమస్యలను పరిష్కరించేందుకే ప్రజా పదవులు కాదా..? అని ఉషశ్రీ చరణ్ నిలదీశారు. రొద్దం మండలానికి చెందిన ఎంపీ పార్థసారథి కనీసం ఇప్పటికైనా ఈ సమస్యను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని, మంత్రి సవిత రొద్దం రైతుల పరిస్థితిపై ప్రత్యేక దృష్టి పెట్టి రాష్ట్ర ప్రభుత్వం ద్వారా తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మరోవైపు పెన్నా నది, చెరువుల్లో నీరు లేకపోవడం, ఇసుక తవ్వకాలతో భూగర్భ జలాలు మరింత అడుగంటిపోతున్నాయని ఉషశ్రీ చరణ్ ఆందోళన వ్యక్తం చేశారు. ఇసుక అక్రమ తరలింపుపై తూతూమంత్రంగా చెక్‌పోస్టులు ఏర్పాటు చేయడం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని, నీటి వనరుల పరిరక్షణపై ప్రభుత్వం బాధ్యతగా వ్యవహరించాలని కోరారు. కరువు కారణంగా పశువులకు మేత కూడా దొరకక రైతులు తమ పశువులను అమ్ముకునే దుస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేసిన ఉషశ్రీ చరణ్ గారు.. ప్రతి మండలంలో తక్షణమే పశుగ్రాసం ఏర్పాటు చేయాలని కోరారు. రైతులు పశువులను అమ్ముకోవడం మొదలైతే చివరకు గ్రామాలను వదిలి వలస వెళ్లే పరిస్థితి వస్తుందని హెచ్చరించారు. రైతు బతికితేనే గ్రామం బతుకుతుంది.. గ్రామం బతికితేనే రాష్ట్రం బతుకుతుంది. రైతులను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం స్పందించి రొద్దం మండలాన్ని తీవ్ర కరువు మండలంగా ప్రకటించి, కేంద్ర బృందాన్ని రప్పించి క్షేత్రస్థాయిలో రైతుల పరిస్థితిని పరిశీలించి న్యాయం చేయాలని, మంత్రి సవిత , ఎంపీ పార్థసారథి రైతుల పక్షాన నిలబడి తక్షణమే చర్యలు చేపట్టాలని ఉషశ్రీ చరణ్ వైయస్ఆర్ సీపీ తరపున డిమాండ్ చేశారు.

కరువుతో అల్లాడుతున్న రైతన్నలు..!!



-మొదటిపేజీ తరువాయి

క్షేత్రస్థాయిలో పంట నష్టాన్ని అంచనా వేయించాలని, పెద్దవడుగూరు, పెద్దపప్పూరు మండలాలను కరువు మండలాలుగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. కరువు మండలాలుగా ప్రకటించి రైతులకు పంట నష్టపరిహారం, ఇన్‌పుట్ సబ్సిడీ, పంటల బీమా పరిహారం అందించాలని, రైతుల రుణాలపై వడ్డీ మాఫీ చేయాలని, ఉపాధి హామీ పనులు కల్పించి రైతు కూలీలను ఆదుకోవాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. దీనిపై స్పందించిన జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి పంట నష్టంపై నివేదిక తెప్పించి ప్రభుత్వానికి పంపి, కరువు మండలాలుగా ప్రకటించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు రైతులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, తెలుగుదేశం, జనసేన, బీజేపీ కార్యకర్తలు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

నడవలేం అనగానే... చక్రాల బండి ఇచ్చేశాడు..!!

పుట్టపర్తి, అక్టోబర్ 05: సీమ వార్త సాయంత్రం. ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా నిర్వహిస్తున్న "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక" కార్యక్రమంలో శ్రీ సత్యసాయి జిల్లా జాయింట్ కలెక్టర్ తన ఉదారతతో మానవత్వాన్ని చాటుకున్నారు.సోమవారం పుట్టపర్తిలోని రెవెన్యూ భవనంలో నందు జిల్లా స్థాయి ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమం జరిగింది. ప్రజల నుండి అర్జీలు స్వీకరిస్తున్న సమయంలో కదిరి డివిజన్‌కు చెందిన పలువురు దివ్యాంగులు తమకు నడవడానికి వీల్ చైర్లు అవసరమని జాయింట్ కలెక్టర్ ని వేడుకున్నారు. అర్జీదారుల పరిస్థితిని చూసి వెంటనే స్పందించిన జేసీ గారు, విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ శాఖ అధికారులను ఆదేశించి అక్కడికక్కడే తక్షణ సహాయాన్ని మంజూరు చేశారు.అనంతరం దివ్యాంగులకు అవసరమైన వీల్ చైర్లను జిల్లా జాయింట్ కలెక్టర్ స్వయంగా పంపిణీ చేశారు.లబ్ధిదారుల వివరాలు

వి. నవీన్ కుమార్ రెడ్డి (గాండ్లపెంట)రామాంజులు (కదిరి పట్టణం)బి. రమాదేవి (బోయపల్లి)అంజనేయులు (కదిరి పట్టణం)సంబంధిత శాఖల అధికారులు వేగంగా స్పందించి తమకు వీల్ చైర్లు అందజేయడం పట్ల లబ్ధిదారులు, వారి కుటుంబ సభ్యులు జిల్లా జాయింట్ కలెక్టర్ కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వికలాంగుల సంక్షేమ శాఖ అధికారి బి. అనిల్, కార్యాలయ సహాయకులు గంగాద్రి, ఇతర జిల్లా స్థాయి అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలి.



పుట్టపర్తి,అక్టోబర్,05: సీమ వార్త సాయంత్రం. ప్రజల సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ప్రజల నుంచి అందిన ప్రతి అర్జీని బాధ్యతాయుతంగా పరిశీలించి నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని శ్రీ సత్యసాయి జిల్లా జాయింట్ కలెక్టర్ అధికారులను ఆదేశించారు.సోమవారం పుట్టపర్తి రైల్వే స్టేషన్ సమీపంలోని రెవెన్యూ భవనంలో నిర్వహించిన 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక' కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుంచి ఆయన వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులు, వినతులను నిర్లక్ష్యం చేయకుండా సత్వరమే పరిశీలించి అర్హత మేరకు పరిష్కరించాలని సూచించారు. ప్రభుత్వ సేవలను ప్రజలకు మరింత చేరువ చేయడంలో అధికారులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల ఫలాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా చర్యలు తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో మొత్తం 357 అర్జీలు రాగా, వాటిపై తగు చర్యలు తీసుకుని పరిష్కరించేందుకు సంబంధిత శాఖల అధికారులకు జాయింట్ కలెక్టర్ ఎండార్స్ చేశారు.ఈ కార్యక్రమంలో డిఆర్ఓ కొండయ్య, పుట్టపర్తి ఆర్డీఓ సువర్ణ,ఎస్‌డిసి విజయ కుమారి తో పాటు వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

సీమ వార్త సాయంకాలం

సోమవారం 5
అక్టోబర్ 2026

స్థానిక ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పనిచేస్తాం

.....కూటమి విజయమే ధ్యేయంగా ప్రతి కార్యకర్త పనిచేయాలి

.....గ్రామస్థాయి నుంచి కూటమి శ్రేణుల సమన్వయంతో ముందుకు



గాండ్లపెంట: అక్టోబర్ 05 సీమ వార్త సాయంత్రం. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయమే లక్ష్యంగా ప్రతి నాయకుడు, కార్యకర్త సమష్టిగా పనిచేయాలని కూటమి నాయకులు పిలుపునిచ్చారు. గ్రామస్థాయి నుంచి కూటమి బలాన్ని మరింత పెంచుతూ, ప్రజలతో మమేకమై ఎన్నికలను సమర్థవంతంగా ఎదుర్కొంటామని జనసేన బిజెపి నాయకులు తెలిపారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లడంతో పాటు, గ్రామాల్లో నెలకొన్న స్థానిక సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేస్తామని నాయకులు పేర్కొన్నారు. "కూటమి ఐక్యతే మా బలం.. లికార్యకర్తల కృషే మా విజయానికి పునాది" అని అన్నారు. జనసేన, బీజేపీ శ్రేణులు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ ప్రతి గ్రామంలో కూటమి అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని సూచించారు.

ఇంటింటికీ కూటమి సందేశం

స్థానిక ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని గ్రామాల్లో ఇంటింటి ప్రచారం, కార్యకర్తల సమావేశాలు, ప్రజలతో ముఖాముఖి కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉండే నాయకత్వాన్ని అందిస్తూ వారి సమస్యలను పరిష్కరించేందుకు నిరంతరం కృషి చేస్తామని చెప్పారు.

కూటమి అభ్యర్థుల గెలుపే లక్ష్యం

స్థానిక సంస్థల్లో కూటమి అభ్యర్థులను గెలిపించడం ద్వారా గ్రామాల అభివృద్ధికి మరింత ఊతం లభిస్తుందని నాయకులు పేర్కొన్నారు. పదవుల కోసం కాకుండా ప్రజాసేవ కోసం పనిచేసే అభ్యర్థులను ప్రజలు ఆదరించాలని కోరారు. "ప్రజల ఆశీస్సులు.. కార్యకర్తల అంకితభావం.. కూటమి ఐక్యతతో స్థానిక ఎన్నికల్లో ఘన విజయం సాధిస్తాం" అని నాయకులు ధీమా వ్యక్తం చేశారు.

సచివాలయ ఉద్యోగులపై నిర్బంధాన్ని ఖండించండి

అక్రమ కేసులు, సస్పెన్షన్లు ఎత్తివేయాలని డిమాండ్

మూడు మండలాల్లో సీఐటీయూ కరపత్రాల పంపిణీ

సచివాలయ ఉద్యోగుల పోరాటానికి సిఐటియూ సంపూర్ణ మద్దతు



పుట్టపర్తి, అక్టోబర్ 5 (సీమవార్త సాయంకాలం బ్యూరో) : స్వర్ణ గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులపై నిర్బంధ వైఖరిని ఖండిస్తున్నామని, అక్రమ కేసులు, సస్పెన్షన్లను ఎత్తివేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి పైపల్లి గంగాధర్, జిల్లా ఉపాధ్యక్షుడు అంకె ముత్యాలు డిమాండ్ చేశారు.సోమవారం పుట్టపర్తి, బుక్కపట్నం, కొత్తచెరువు మండలాల్లోని స్వర్ణ సచివాలయాల్లో సీఐటీయూ ఆధ్వర్యంలో కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ చలో విజయవాడను భగ్నం చేసేందుకు ప్రభుత్వం యత్నించిందని ఆరోపించారు. ముందుగానే అనుమతి కోరినా సెప్టెంబర్ 26న నిరాకరించారని తెలిపారు. మహిళలని చూడకుండా వందలాది మందిని అరెస్టు చేసి స్టేషన్లలో ఉంచారని విమర్శించారు. మంచినీరు, ఆహారం కూడా ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు.అయినా ఉద్యోగులు ధర్నా చౌక్ లో ధర్నాను జయప్రదంగా నిర్వహించారని అభినందించారు. 45 మందిపై బనాయించిన కేసులను ఎత్తివేయాలని కోరారు. ఆటోమేటిక్ అడ్వాన్స్మెంట్, ఇంక్రిమెంట్లు, ప్రొబేషన్ ఏరియర్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. జీవో 5తో ఉద్యోగుల సంఖ్య కుదించి పనిభారం మోపారని, హెల్త్ సెక్రటరీలపై సర్వేలు, యాప్ ల భారం మోపారని విమర్శించారు. సమస్యలు పరిష్కరించకపోతే పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని హెచ్చరించారు.

ఆకుకూరల ఆహారమే మనకు మంచి ఆరోగ్యం.


ఎర్రయ్య గారి పల్లి, తిరగం వాండ్లపల్లి గ్రామాల్లో పౌష్టికాహార మాసోత్సవాలు.

సూపర్వైజర్ మంజుల ఆధ్వర్యంలో కార్యక్రమాలు.



గోరంట్ల అక్టోబర్ 5 సీమ వార్త సాయంత్రం. గోరంట్ల మండలం బుదిలీ సెక్టార్ సిరగం వాండ్ల పల్లి,ఎర్రయ్య గారి పల్లి, అంగన్వాడీ కేంద్రాల నందు ప్రాజెక్టు సీడీపీఓ డాక్టర్ శాంత లక్ష్మి ఆధ్వర్యంలో అంగన్వాడీ ఉత్సవశీ, 9 వ జాతీయ పౌష్టికాహార మాషోత్సవం కార్యక్రమం నిర్వహించడం జరిగింది..చిన్నారుల లో ఆరోగ్యం తో పాటు ఆటపాట లు శారీరకంగా మానసికంగా, సామాజిక అభివృద్ధి జరగాలి అంటే ఈ పోషక ఆహారం చాలా అవసరం.ఆహారం లో వైవిధ్యత తో కూడిన ఆహారాన్ని తీసుకోవాలి అని,,ప్రతి రోజు సమతులమైన ఆహారాన్ని తీసుకోవాలని, నిత్యం మనం తినే ఆహారం లో తప్పనిసరిగా ఆకుకూరలు,కూరగాయలు, పప్పు దినుసులు, చిరు ధాన్యాలు తీసుకోవాలని, అంగన్వాడీ కేంద్రాల నుంచి లభించే పౌష్టికాహారం తప్పనిసరిగా తీసుకోవాలని తెలియ చేయటం జరిగింది. గర్భవతి గా వున్నప్పటి నుంచే మంచి ఆహారం తీసుకోవడం వల్ల పుట్టే బిడ్డ ఆరోగ్యంగా పుడుతుంది,,బిడ్డ ఎదిగిన తర్వాత కూడా అనారోగ్య సమస్యల బారిన పడకుండ వుండగలుగుతారు.,ఈ అంగన్వాడీ కేంద్రాల నందు పౌష్టికాహార ఎక్సహిబిషన్ నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమం తో పాటు నులి పురుగుల నిర్మూలన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.సీడీపీఓ చిన్నారులకు నులి పురుగుల టాబ్లెట్స్ వేయటం జరిగింది..కార్యక్రమానికి సూపెర్వైసర్ మంజుల మేడమ్,స్కూల్ టీచర్ లు ప్రభాకర్,అయ్యప్పనాయక్,గీతా వాణి, కూటమి నాయకులు నీలకంట రెడ్డి, వెంకట రాముడు, ఆనంద్,రామాంజనేయులు, ఏఎన్ఎం రాధమ్మ, ఆశా కార్యకర్త శబరి, అంగన్వాడీ టీచర్ భార్గవి,నశీజమ్మ,హెల్పర్ సుమలత,అమ్మా జాన్, గర్భిణులు, బాలింత లు, వూరి గ్రామ ప్రజలు, లబ్ధిదారులు పాల్గొనడం జరిగింది..

అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా జమ్మిమానిపల్లి గ్రామ పాఠశాల గురువులకు సన్మానం



మడకశిర అక్టోబర్ 5 సీమ వార్త మండల పరిధిలోని గౌడనహళ్ళి పంచాయతీ జమ్మిమానిపల్లి గ్రామం లోని ఎంపీపీ పాఠశాల లో అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ప్రధానోపాధ్యాయులు సురేష్ సహచర ఉపాధ్యాయులు శశాంక్ ఫయాజ్ ఖాన్ గురువులకు పూర్వ విద్యార్థి క్లస్టర్ కన్వీనర్ మురళి బాబు మరియు గ్రామస్తుల సమక్షంలో శాలువాలు పూల మాలలు తో సత్కరించి సన్మానించి స్వీట్లు పంచి గౌరవించడం జరిగింది. ఈ కార్యక్రమం లో డీలర్ మహబూబ్ బాషా విద్యార్థుల తల్లి తండ్రులు, గ్రామస్తులు శివ కుమార్ ,గంగాధర్, అనిల్ ,తదితరులు పాల్గొన్నారు.

జాతీయ విద్యా విధానం....

2020 వర్క్ షాప్ కు ఎంపికైన అధ్యాపకురాలు ప్రమీల



కదిరి అక్టోబర్ 5 సీమ వార్త సాయంత్రం. ఇంటర్మీడియట్ బోర్డ్ తరపున ఢిల్లీ లో ఎన్సీఈఆర్టీ నిర్వహిస్తున్న జాతీయ విద్యా విధానం 2020 వర్క్ షాప్ కు రాయలసీమ తరఫున తనకల్లు జూనియర్ కాలేజీలో పనిచేస్తున్న అర్థశాస్త్ర అధ్యాపకురాలు శ్రీమతి ప్రమీల ఎంపికయ్యారు. ఆమె మాట్లాడుతూ తనని ఎంపిక చేసిన ఇంటర్మీడియట్ బోర్డు వారికి కృతజ్ఞతలు తెలియజేశారు, ఇంటర్మీడియట్ విద్యా విధానంలో మరియు పరీక్షలలో మార్పులు తీసుకురావడానికి తన వంతు కృషి చేస్తానని తెలియజేశారు.ఆమె ఢిల్లీ లో నిర్వహించే వర్క్ షాప్ కీ హాజరైవుతారు.ఆమెకు తోటి అధ్యాపకులు మరియు సిబ్బంది, విద్యార్థులు అభినందనలు తెలియజేశారు.

గ్రామీణ విలేకరులకు శిక్షణ తరగతులు ఎంతో ఉపయోగకరం.

ఎమ్మెల్యేలు నాని,





మురళీమోహన్ మడకశిర అక్టోబర్ 5 సీమ వార్త సాయంకాలం గ్రామీణ ప్రాంతా విలేకరులకు శిక్షణా తరగతులు ఎంతో అవసరమని పూతలపట్టు ఎమ్మెల్యే మురళీమోహన్, చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని తెలిపారు. తిరుపతి జిల్లా శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం సెనేట్ కార్యాలయంలో రెండు రోజులపాటు సి ఆర్ మీడియా అకాడమీ చైర్మన్ ఆలపాటి సురేష్ కుమార్ ఆధ్వర్యంలో రెండు రోజులపాటు శిక్షణ తరగతులు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మొదటి రోజు పులవర్తి నాని కార్యక్రమాన్ని ప్రారంభించి విలేకరులకు సలహాలు సూచనలు అందించారు. రెండవ రోజు హాజరైన పూతులపట్టు ఎమ్మెల్యే మురళీమోహన్ తనదైన శైలిలో విలేకరులకు సలహాలు సూచనలు అందిస్తూ సి ఆర్ మీడియా కమిటీ చైర్మన్ ను అభినందిస్తూ ఎన్నో సలహాలు అందించారు. రెండు రోజులపాటు జరిగిన శిక్షణ కార్యక్రమానికి హాజరైన గ్రామీణ విలేకరులందరికీ ప్రశంసా పత్రాలు అందజేశారు. అదేవిధంగా ఇతర ప్రాంతాల నుండి వచ్చిన గ్రామీణ విలేకరులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తూ వారికి తగిన సలహాలు సూచనలు అందించడం జరిగింది. అదేవిధంగా సీనియర్ పాత్రికేయుడు గోవిందప్ప తగు సలహాలు సూచనలు విలేకరులకు అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయనను అభినందిస్తూ ప్రశంసా పత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రెండు రోజులపాటు జరిగిన శిక్షణ తరగతులకు తిరుపతి జిల్లా విలేకరులే కాక ఇతర ప్రాంతాల నుండి విలేకరులు శిక్షణ తరగతులకు హాజరు కావడం జరిగింది.

జన సైన్యానికి తోడునవుతా.

.....నవీన్ నిచ్చల్ తో... గోరంట్ల జనసైన్యం భేటీ.

జన సైన్యానికి నేను అండగా ఉంటా... గోరంట్ల నాయకులకు నవీన్ హామీ.





గోరంట్ల అక్టోబర్ 5 సీమ వార్త సాయంత్రం. హిందూపురానికి చెందిన నవీన్ నిచ్చల్ ఇటీవల జనసేన పార్టీలో చేరిన నేపథ్యంలో గోరంట్ల మండల జనసేన పార్టీ నాయకులు హిందూపురం పట్టణంలోని నవీన్ నిచ్చల్ నివాసంలో ఆయనను కలిశారు. గోరంట్ల మండల జనసేన పార్టీ అధ్యక్షులు సంతోష్ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలి వెళ్లి నవీన్ నిచ్చల్ కు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా నవీన్ నిచ్చల్ మాట్లాడుతూ జనసేన పార్టీ బలోపేతమే మన లక్ష్యం అలాగే కూటమి బలోపేతమే లక్ష్యంగా పనిచేయాలని సూచించాడు ఎల్లవేళలా మీకు నేను అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో హిందూపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ ఆకులు ఉమేష్ పాలుపంచుకున్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు ఎం సంతోష్ కుమార్,జిల్లా కార్యదర్శి సురేష్, కార్యక్రమాల కమిటీ సభ్యులు పోగదొట్ట వెంకటేష్, వీర మహిళ కావేరి, సింగల్ విండో డైరెక్టర్ నాగేష్ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ నరేష్ మందలపల్లి పంచాయితీ రామంజి, చౌడేశ్వరి కాలనీ శ్రీనివాసులు, గోవిందప్ప, శ్రీరాములు, గుంటిపల్లి తిరుపాల్, గాజుల రమేష్,గంగంపల్లి రమణ, నాగేంద్ర, నాగభూషణ, తదితరులు పాల్గొన్నారు

మండల స్పెషల్ ఆఫీసర్గా...

డాక్టర్ ప్రకాష్ బాధ్యతల స్వీకారం.



గోరంట్ల అక్టోబర్ 05 సీమ వార్త సాయంత్రం. గోరంట్ల మండల స్పెషల్ ఆఫీసర్ గా డాక్టర్ ప్రకాష్ నూతన బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయం లోని తన చాంబర్లో సోమవారం బాధ్యతలు స్వీకరిస్తూ కార్యాలయ అధికారులు సిబ్బందితో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. మండల సోషల్ ఆఫీసర్ గా బాధ్యతలు స్వీకరించిన ప్రకాష్ పెనుగొండ డివిజన్ లో డిప్యూటీ డైరెక్టర్ గా విధులు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలానికి మంజూరు అవుతున్న ప్రభుత్వ నిధులను సకాలంలో వినియోగించి ప్రజలకు అన్ని రకాల మౌలిక సదుపాయాలు సకాలంలో అందేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ కార్యాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గాల్లోకి ఎగిరిన... సున్నపు సుధ బెలూన్.

అన్నా క్యాంటీన్ ప్రారంభోత్సవానికి భారీ ఏర్పాట్లు.

బస్టాండ్లో భారీ బెలూన్ లు ఏర్పాటుచేసిన....టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు సుధాకర్ రెడ్డి.



గోరంట్ల అక్టోబర్ 5 సీమ వార్త సాయంత్రం : గోరంట్ల పట్టణం లోని బస్టాండ్ వద్ద మంగళవారం మంత్రి సవితమ్మ తన తండ్రి పేరిట సొంత ఖర్చులతో ప్రారంభిస్తున్న అన్న క్యాంటీన్ ప్రారంభోత్సవ ఏర్పాట్లు అంగరంగ వైభవంగా చేపడుతున్నారు.తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు, కమ్మవారి పల్లి మాజీ సర్పంచ్ సున్నంపల్లి సుధాకర్ రెడ్డి మంత్రుల రాకకు స్వాగతం పలుకుతూ అన్నా క్యాంటీన్ ప్రారంభోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ బెంగళూరు ప్రాంతం నుంచి తెప్పించిన భారీ బెలూన్లను బస్టాండు లోని పలు భవనాలపై ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు లక్ష్మీనారాయణ, మాజీ సర్పంచ్ ఉత్తమ రెడ్డి, గుంటిపల్లి ఈశ్వరయ్య, సత్యనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు విస్తరణలో... ఇంటి స్థలాలు కోల్పోయాం న్యాయం చేయండి.



గోరంట్ల అక్టోబర్ 05 సీమ వార్త సాయంత్రం. మండలంలోని మల్లాపల్లి సచివాలయం పక్కన గత ప్రభుత్వ హయాంలో నిరుపేదలుగా భావించి మాకు ఇంటి పట్టాలు ఇచ్చారని అయితే ప్రస్తుతం రోడ్డు విస్తరణలో భాగంగా ఆ స్థలాలు రోడ్డుకు పోయాయని అందులో కొందరు పాయాలు నిర్మించుకున్నారని జరిగిన నష్టాన్ని అంచనా వేసి సాయం అందించాలని బాధ్యత స్థల యజమానులు తాసిల్దార్ మధు నాయక్ కు వినతి పత్రం అందజేశారు. ఈ ఫిర్యాదు పై విచారణ జరిపి తగు న్యాయం చేస్తామని అధికారులు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ముస్లిం సమైక్య వేదిక సత్య సాయి జిల్లా అధ్యక్షులు కలిపి షంషోద్దీన్ తో పాటు పలువురు పాల్గొన్నారు.

Printed, Pulished, Owned by BEEREA ESWARAYYA & Printed at M/S ESWAR Offset Printers D.No. 1-1756, Chowdeswary Colony, Gorantla, Sri Sathya Sai (Dt)A.P.
RNI No: APTEL /25/A2860 & Published at D.No. 1-1756, Chowdeswary Colony, Gorantla, Sri Sathya Sai (Dt)A.P. Editor B. ESWARAYYA Cell :9490860881